Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 163 | శనివారం 29 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50



IRS PUBLICATIONS

irspublications12@gmail.com




## వాయు కాలుష్యంపై పార్లమెంటులో చర్చ జరగాలి

### - రాహుల్ డిమాండ్

**న్యూఢిల్లీ-సూర్యవాస్తవం:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1 నుంచి 19 వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు నగరాల్లో వాయుకాలుష్యంపై పార్లమెంటులో చర్చ జరగాలని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ శుక్రవారం డిమాండ్ చేశారు. వాయు కాలుష్య సమస్యకు కేంద్రం వద్ద ఎలాంటి ప్రణాళిక గానీ, జవాబుదారీతనం గానీ లేదని రాహుల్ మండిపడ్డారు. 'నేను కలిసిన ప్రతి తల్లి నాకు ఒకే మాట చెబుతుంది. తన బిడ్డ విషపూరిత గాలిని పీల్చుకుంటూ పెరుగుతోంది అని. వారు ఈ విషయంపై అలసిపోయారు. భయపడ్డారు. ఇప్పుడు మాత్రం కోపంగా ఉన్నారు. మోడీజీ భారతదేశ పిల్లలు వాయుకాలుష్యంతో మన ముందు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనిపై మీరు మౌనంగా ఎలా ఉండగలుగుతున్నారు? మీ ప్రభుత్వం వద్ద వాయుకాలుష్యంపై ఎందుకు అత్యవసర ప్రణాళిక, జవాబుదారీతనం లేదు? భారతదేశానికి వాయు కాలుష్యంపై తక్షణమే వివరణాత్మక చర్చ అవసరం. ఆరోగ్య అత్యసర పరిస్థితిని పరిష్కరించడానికి కఠినమైన, అమలు చేయగల కార్యాచరణ ప్రణాళిక అవసరం. మన పిల్లలు స్వచ్ఛమైన గాలికి అర్హులు. దీనికి సాకులు వంక పెట్టడం కాదు' అని రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.


# రాజధానికి మరో 20 వేల ఎకరాలు

### - మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం

**అమరావతి, సూర్యవాస్తవం:** రాజధాని అమరావతిలో రెండో దశ కింద 16,666.57 ఎకరాలను రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం భూ సమీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. సమావేశ నిర్ణయాలను సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి సచివాలయంలో మీడియాకు వివరించారు. రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సిఆర్‌డిఎ) పరిధిలోని వైకుంఠపురం, వడ్డమాను, పెదపరిమి, కార్లపూడి, హరిశ్చంద్రపురం, పెద్ద మద్దూరు, ఎంద్రాయి గ్రామాల్లో ఈ భూములను సమీకరించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపిందని పార్థసారధి వెల్లడించారు. ఇవి కాకుండా ప్రభుత్వ, అసైన్డ్, దేవదాయ భూములు సుమారు మరో 3,500 ఎకరాలు ఉంటాయని తెలిపారు. భూ సమీకరణకు అంగీకారం తెలుపుతూ ఈ గ్రామాల్లో గ్రామసభలు తీర్మానం చేశాయని చెప్పారు. రాజధాని అభివృద్ధి

2లో





## అమరావతిలో కాస్మోస్ ప్లానిటోరియం

### - నిర్మలా, చంద్రబాబు సమక్షంలో కీలక ఒప్పందం

**అమరావతి సూర్యవాస్తవం:** రాజధాని అమరావతిలో కీలకమైన కాస్మోస్ ప్లానిటోరియం రాబోతోంది. ఈ మేరకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ సంస్థ రాష్ట్రంతో శుక్రవారం ఒప్పందం చేసుకుంది. ఆ సంస్థ డైరెక్టర్ అన్నపూర్ణి, సిఆర్‌డిఎ కమిషనరు కన్నబాబు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. విద్యార్థుల్లో సైన్స్, ఆస్ట్రోలజీపై ఆసక్తి పెరచేరదుకు ఈ ప్లానిటోరియం ఎరతో ఉపయుక్తంగా ఉంటుంది. ఈ ఒప్పందంపై నిర్మలా సీతారామన్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో పాకిస్తాన్-ఇరడియా సరిహద్దుల్లోని అత్యంత ఎత్తయిన పర్వతాలపై కూడా ఇటువంటి ప్లానిటోరియం నిర్మించారని, అన్ని నక్షత్రాలను దగ్గరుండి ఒకేసారి చూసే అవకాశర కనిపించిందని ఆమె ప్రశంసించారు.

#### అమరావతిలో బ్యాంక్ స్ట్రీట్

రాజధాని అమరావతి నగరంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. 15 బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు శుక్రవారం నాడు శంకుస్థా పన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు ఆయా సంస్థల అధి పతులు స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరుకావడం విశేషం. దీంతో ముంబైలో ఉండాల్సిన ఆర్థిక యంత్రాంగం అంతా

2లో

## నయా భారత్ ఎవరికీ తలవంచదు

### - కర్నాటకలోని ఉడిపిలో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు
### - గోవాలో రాముడి విగ్రహం ఆవిష్కరణ

**ఉడిపి, సూర్యవాస్తవం:** నయా భారత్ ఎలాంటి బెదిరింపులకు తలొగ్గదని, దేశ పౌరుల రక్షణ కోసం ఎంత దూరమైనా వెళ్తుందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఉగ్ర దాడుల తర్వాత, ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా నిర్లిప్తంగా ఉండేవని విమర్శించారు. ''ఆపరేషన్ సుదర్శన్ చక్ర'' దేశానికి 'భద్రత వలయాన్ని' అందిస్తుందని, ఎవరైనా శత్రువులు భారత్‌పై దాడికి ప్రయత్నిస్తే, వారిని సర్వనాశనం చేస్తుందని అన్నారు. కర్నాటకలోని ఉడిపిలో జరిగిన లక్ష కంఠ గీత పారాయణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ''ఈ ఏడాది ఎర్రకోట నుంచి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో 'సుదర్శన చక్ర మిషన్'ను ప్రకటించాం. రానున్న దశాబ్దకాలంలో భారత జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ మిషన్‌ను ప్రారంభించాము' అని ఆయన స్పష్టం చేశారు. గోవాలో ప్రపంచంలోనే ఎత్తైన రాముడి విగ్రహం ఆవిష్కరణ ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రాముడి విగ్రహాన్ని శుక్రవారం ప్రధాని మోడీ ఆవిష్కరించారు. దక్షిణ గోవాలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగాలీ జీవోత్తమ్ మఠంలో ఏర్పాటు చేసిన 77 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా అక్కడ పర్యటించిన ప్రధాని మోడీ, విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అశోక్ గజపతిరాజు, సీఎం ప్రమోద్ సావంత్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు.



## ఒకే చోట చేనేత, హస్త కళా రూపాలు,

# జీసీసీ ఉత్పత్తుల అమ్మకాలు

- ఈ ఉత్పత్తులు ఒకేచోట విక్రయించేలా వాణిజ్య సముదాయాల ఏర్పాటు
- అరకు కాఫీ ఉత్పత్తులు కూడా లభ్యం
- దేశంలో తొలి విడతగా 5 ప్రధాన నగరాల్లో..
- ఏపీలో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ఏర్పాటు
- వచ్చే నెల 20 నుంచి తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్
- 8 నుంచి లేపాక్షి వారోత్సవాలు
- రాష్ట్ర చేనేత మంత్రి సవిత

**అమరావతి సూర్యవాస్తవం:** ఒకే చోట ఆప్కో, లేపాక్షి, జీసీసీ ఉత్పత్తులను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా ఆప్కో, లేపాక్షి, అరకు కాఫీతో కూడిన జీసీసీ ఉత్పత్తుల వాణిజ్య సముదాయాన్ని ఏర్పాటు చేయను న్నామన్నారు. ఇటువంటి వాణిజ్య సముదాయాలను తొలి విడతగా దేశంలోని అయిదు ప్రధాన నగరాల్లో ఏర్పాటు చేయనున్నామన్నారు. దీనిలో భాగంగా ఏపీలో మూడు చోట్ల నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతిలో వచ్చే నెల 20 నుంచి చేనేత, హస్త కళల ఎగ్జిబిషన్ ను నిర్వహించనున్నామన్నారు. దేశ వ్యాప్త లేపాక్షి వారోత్సవాల్లో భాగంగా ఏపీలో వచ్చే నెల ఎనిమిదో తేదీ నుంచి 14వ తేదీ వరకూ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడలోని ఓ హెూటల్ లో ఏపీ చేనేత, హస్తకళల అభివృద్ధి గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, లేపాక్షి ఎండీ విశ్వతో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. చేనేతలకు, హస్త కళాకారులకు, గిరిజనులకు ఆర్థిక భరోసాతో కూడిన జీవనం అందించడమే సీఎం చంద్రబాబునాయుడు నేతృ త్వంలోని కూటమి లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా చేనేత, హస్త కళలు, అరకు కాఫీతో కూడిన జీసీసీ ఉత్పత్తులు

2లో




సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# అమరావతిలో కాస్మోస్ ప్లానిటోరియం



(మొదటిపేజీ తరువాయి)

అమరావతిలోనే కనిపించింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి అవసరమైన సాయం అందించేందుకు ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ బ్యాంకులు కేవలం రుణాలను ఇవ్వడానికే పరిమితం కాకుండా అందరికీ ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు కూడా ప్రయత్నించాలని సూచించారు. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న అమరావతి నగరానికి ఆర్థికంగా కూడా భరోసా ఉండాలని, అందుకే ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు కూడా ఇక్కడకు వస్తున్నాయని అన్నారు. రాజధాని నిర్మాణానికి రైతులు ఎన్నో త్యాగాలు చేశారని, వారికి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందన్నారు. ఆర్థిక జిల్లా హైదరాబాద్లో చంద్రబాబు హయాంలోనే ఏర్పాటైందని, ఇప్పుడు బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు అమరావతిలో ఆయన హయాంలోనే వస్తుండడం అభినందించదగ్గ విషయమ ని వ్యాఖ్యానించారు. అంతకు ముందు రాష్ట్రంలో ఉద్యానవన హక్కు సాయం అందించాలని చంద్రబాబు చేసిన సూచనను నిర్మలా సీతారామ న్ ప్రస్తావిస్తూ రాయలసీమలోని తొమ్మిది జిల్లాల్లో ఉద్యానవన పంటల అభివృద్ధి, మార్కెటింగ్కు బ్యాంకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎ క్యాకింగ్, కోల్ట్ చెయిన్ పరిశ్రమల స్థాపనకు కూడా ప్రోత్సహించాలని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బ్యాంకులు పనిచేయాలని నిర్దేశిం చారు. క్యాంటమ్ వాలీ, ఎఐ ప్రాజెక్టుల కోసం జిల్లాకో ఎఐ శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఏడాదిలో రాష్ట్రం ప్యూచ రిస్టిక్ కేపిటల్ నగరంగా మారుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

**అన్జవబుల్గా...**

అమరావతి నగరం అన్ స్టాపబుల్ నగరంగా అభివృద్ధి సాధిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గత పాలకుల విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే బయటపడుతోందని, ఇందుకు కేంద్రం కూడా చేయూతనిస్తోందని చెప్పారు. రాజధాని నిర్మాణం, పోల వరం వంటి అన్ని విషయాల్లోనూ వేగంగా పనిచేస్తున్నామన్నారు. వీటికోసం కేంద్రం కూడా భారీగానే నిధులు ఇస్తోందన్నారు. విశాఖ ఉక్కును ప్రస్తావిస్తూ కేంద్ర, రాష్ట్రాల చొరవ వల్లనే పరిశ్రమ కష్టాల నుంచి బయటపడుతోందన్నారు. రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అంద కోసం బ్యాంకులు, కేంద్రం నుంచి కావాల్సిన సాయంపైనా చంద్రబాబు వివరించారు. అమరావతిలో రూ.56 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులన 0 ప్రారంభించామని, ఇప్పటికే ఏడు జాతీయ రహదారులను అనుసంధానం చేశామని తెలిపారు. 2027 నాటికి పోలవరం, 2028 నాటికి రా జధాని నిర్మాణాలు పూర్తి చేస్తామని చెప్పారు. రాయలసీమలో కరవు నివారణ కోసం చేపట్టే ప్రాజెక్టుకు కూడా సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని తదితరులు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి బ్యాంకులు మరింతగా సహకరించాలన్నారు. ఇన్ని బ్యాంకులు ఒకేచోట కొలువుతీరడం అ ద్భుతమని వారు వ్యాఖ్యానించారు.

# పోలీస్ శాఖలో క్రమశిక్షణ చాలా ముఖ్యం



**పుట్టపర్తి, సూర్యవాస్తవం:** ఆరోగ్యం చక్కగా ఉన్నప్పుడే పోలీస్ శాఖలో సమర్ధవంతంగా విధులు నిర్వహించగలుగుతారని ఆ దిశగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా ఉంటూ ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం, చేసే విధంగా అలవాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ సూచించారు, జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని స్థానిక పోలీసు పరేడ్ మైదానం నందు శుక్రవారం ఉదయం ఏ.ఆర్ సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, హెూంగర్డ్ సిబ్బందితో నిర్వహించిన పరేడ్ ను జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపిఎస్ తనిఖీ చేశారు,ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ...పరేడ్ అనేది క్రమ శిక్షణకు నిదర్శనం, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో పరేడ్ కి ఎంతో అవస్యకత ఉందన్నారు., సిబ్బంది విధి నిర్వహణలో తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుం టారని, పరేడ్ కార్యక్రమం సిబ్బంది అందరిని సమైక్యంగా చేస్తూ సమిష్టి విధి నిర్వహణకు తోడ్పడుతుందని, సిబ్బంది పరేడ్ లో పాల్గొనేలా అలవర్చుకోవాలన్నారు. ఎస్కార్ట్ పరంగా విధులు నిర్వహించే సిబ్బంది ఎటువంటి పరిస్థితులలో కూడా ముద్దాయిలతో జతకట్టకూడదని, ఎస్కార్ట్ విధులలో నిబద్ధతగా వ్యవహరించి విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లా పోలీసులు అందరూ ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి అని, ఆరోగ్యం మెరుగదల కోసం ప్రతీరోజూ గ్రౌండు, ప్రాక్టీస్ మరవద్దు ఎస్పీ సూచించారు, మీ ఆరోగ్యం బాగున్నప్పుడే మీకుటుంబం కూడా బాగుంటుందని, సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉండి తమ కర్తవ్యాన్ని, సమర్ధవంతంగా నిర్వహించినప్పుడే సమాజం కూడా శాంతియుతంగా ఉంటుందని తెలియజేసారు, సిబ్బంది కి ఏ కష్టం వచ్చినా,విధుల్లో లేదా ఇతర విషయాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావా లన్నారు. సిబ్బంది సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇస్తానని, సిబ్బందికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎస్పీ తెలియజేసారు.

# రాజధానికి మరో 20 వేల ఎకరాలు

(మొదటిపేజీ తరువాయి)

కోసం అవసరమైతే మూడో దశలో కూడా భూములను తీసుకుంటామని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. అలాగే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) ఆధ్వర్యాన నిర్మించనున్న ఆస్పత్రుల్లో సిబ్బంది నియామకం ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగబోదని, కాంట్రాక్టు పొందిన కంపెనీనే నియమిస్తుందని తెలిపారు. తొలిదశలో పిపిపి కింద నిర్మాణం చేయనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల కళాశాలలకు గతంలో కేటాయించిన భూముల్లో కోత విధించామన్నారు. ఆదోని కళాశాలకు గతంలో కేటాయించిన 59.10 ఎకరాలను 49.64 ఎకరాలకు తగ్గించామన్నారు. మదనపల్లెలో 97 ఎకరాలను 52.47 ఎకరాలకు, మార్కాపురంలో 49.99 ఎకరాలను 47.10 ఎకరాలకు, పులివెందులలో 51.51 ఎకరాలను 48.50 ఎకరాలకు తగ్గించామని తెలిపారు. 33 ప్లస్ 33 ఏళ్ల రాయితీకాలం తర్వాత అన్ని మౌలిక సదుపాయాలు, ఆస్తులు ప్రభుత్వానికి తిరిగి బదిలీ చేయబడతాయని తెలిపారు. ప్రభుత్వ కోటా కింద నీట్ అలైన్డ్ రిజర్వేషన్ కేటగిరీలతో 50 సీట్లు ఉంటాయని, ఇవి పూర్తిగా రాష్ట్రానికి చెందిన విద్యార్థులకే కేటాయిస్తామన్నారు. మిగిలిన సీట్లకు ఎపి ఉన్నత విద్య నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ (ఎపిహెచ్ఇఆర్ఎంసి) ఫీజులను నిర్ణయిస్తుందన్నారు. కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆస్పత్రుల్లో 70 శాతం పడకలు ఉచితంగా ఉంటాయని, 30 శాతం కాంట్రాక్టు పరిధిలో ఉంటాయని వివరించారు. రెండేళ్ల పాటు ప్రభుత్వాస్పత్రుల్లోని సిబ్బందిని పిపిపి ఆస్పత్రులకు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. పిపిపి ఆస్పత్రులకు ప్రభుత్వాస్పత్రి పేరుతో పిపిపి భాగస్వామి పేరు కూడా పెట్టుకోవచ్చునని చెప్పారు. ప్రైవేట్ ఆయుష్ ఆస్పత్రులను క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్-2010 పరిధిలోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. చట్ట సవరణ ద్వారా ప్రైవేట్ ఆయుష్ ఆస్పత్రులను తగు విధంగా నియంత్రించొచ్చన్నారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ అభివృద్ధిలో అదాని ఇన్ఫ్రా, అదాని కొనెక్స్, అదాని పవర్, భారతీ ఎయిర్టెల్, నెక్స్ట్రా డేటా, నెక్స్ట్రా వైజాగ్ కంపెనీలను భాగస్వామ్యులు చేయాలని రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేసిన అభ్యర్థనకు ఆమోదం తెలిపామన్నారు. టిడ్కోపై ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందిందని తెలిపారు. మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసి ఈ నివేదికపై సమగ్రంగా చర్చించి ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై తగు నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. సుమారు 1.44 లక్షల గృహాలను ఉగాదికి లబ్ధిదారులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఓటరు జాబితాల తయారీ, ప్రచురణ కోసం ప్రతియేటా జనవరి మొదటి తేదీతోపాటు ఏప్రిల్, జులై, అక్టోబరు 1వ తేదీలకు అర్హత కల్పిస్తూ ఎపి పంచాయతీరాజ్ చట్టం-1994కు సవరణ చేసేందుకు డ్రాఫ్ట్ ఆర్డినెన్స్కు ఆమోదం తెలిపామన్నారు. 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం ఎపి మార్క్ఫెడ్ ద్వారా రూ.5 వేలకోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాన్ని పొందేందుకు ఆమోదం తెలిపామన్నారు. ఖాళీ భూమి పన్నుపై 50 శాతం మినహాయింపు ఇచ్చేందుకు 2020 నవంబరు 24లో జారీ చేసిన జిఓ 198లోని రూల్ 7(1)లో చేర్చబడిన నిబంధనల ప్రకారం డ్రాఫ్ట్ బిల్లు ప్రతిపాదనకు ఆమోదం తెలిపామన్నారు. ఎస్టి, ఎస్సి వినియోగదారులకు రూఫ్టాఫ్, గ్రౌండ్ మౌంటెడ్, సోలార్ ఇన్స్టాలేషన్ల అమలుకు నాబార్డు నుంచి ప్రభుత్వ హామీతో రూ.3,762.26 కోట్ల రుణానికి ఆమోదం తెలిపామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు కింద కొన్ని పనులకు రూ.542.85 కోట్లకు పరిపాలనా ఆమోదం తెలిపామన్నారు. రెవెన్యూ శాఖలోని ఫారం ఎక్స్ క్లెయిమ్లను దాఖలు చేసే కాలాన్ని పొడిగించేందుకు, 2024 జూన్ 15వ తేదీ వరకు జరిగిన లావాదేవీల క్రమబద్ధీకరణను అనుమతించేందుకు ఎపి రైట్స్ ఇన్ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్స్ రూల్స్-1989 రూల్ 22(2) నిబంధనల ప్రకారం సమాచార, పౌరసంబంధాలశాఖ డైరెక్టర్ విశ్వనాథన్ పాల్గొన్నారు.

## ఒకే చోట చేనేత, హస్త కళా రూపాలు,

# జీసీసీ ఉత్పత్తుల అమ్మకాలు

(మొదటిపేజీ తరువాయి)

ఒకే వాణిజ్య సముదాయంలో లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. దీనిలో భాగంగా చేనేత, హస్త కళారూపాలు, అరకు కాఫీతో పాటు జీసీసీ ఉత్పత్తులు ఒకేచోట లభ్యమయ్యేలా వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. తొలి విడతగా దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, హైదరాబారాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ఇటువంటి వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుంటున్నట్లు వెల్లడించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని మంత్రి ఆదేశించారు.

**20 నుంచి తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్...**



రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే విజయవాడ, గుంటూరు, రాజమండ్రిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎగ్జిబిషన్లకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్షలాది మంది ప్రజలు తిరుపతికి తరలొస్తారన్నారు. ఈ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే నెల 20 నుంచి జనవరి పదో తేదీ వరకూ 22 రోజుల పాటు చేనేత, హస్త కళల ఎగ్జిషన్ నిర్వహించనున్నామని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేపట్టాలని చేనేత, లేపాక్షి అధికారులను మంత్రి సవిత ఆదేశించారు.

**వచ్చే నెల 8 నుంచి లేపాక్షి వారోత్సవాలు....**

వచ్చే నెల ఎనిమిదో తేదీ నుంచి దేశ వ్యాప్తంగా లేపాక్షి వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో లేపాక్షి ఉత్సవాలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. కడపలో జరిగే లేపాక్షి ఉత్సవాల్లో వచ్చే నెల 11వ తేదీన తాను పాల్గొనబోతున్నట్లు మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో నిర్వహించే లేపాక్షి వారోత్సవాలు ఘనంగా జరిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చేనేత, లేపాక్షి అధికారులు పాల్గొన్నారు.



## బాస్కెట్ బాల్లో మెరిసిన అనంతపురం ముత్యాలు

**విజయవాడలో సత్తా చాటిన చిచ్చరపిడుగులు**

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, నవంబర్ 28:** 69వ ఆంధ్రప్రదేశ్ అండర్-19 ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్ విజయవాడలోని మారిస్ స్టెల్లా కళాశాలలో నిర్వహించారు. ఈ ఆటలో తూర్పు గోదావరితో అనంతపురం గట్టిపోటీని ఎదుర్కొని ఫైనల్స్లో అనంతపురం 6 పాయింట్ల తేడాతో ఓడి టోర్నమెంట్లో 2వ స్థానంలో నిలిచింది. ఆటలో సత్తా చాటిన ఎం.షాహిద్ అఫ్రిది, కె. సంజయ్ రెడ్డి టి.విజయ్, సాయి హర్ష, ఎస్.మహమ్మద్ ఖాజా, కరీం, టి.హర్ష,టి.భరత్,జి. దినేష్ కుమార్ రెడ్డి,కె. సాయి కుమార్,ఎస్.సాత్విక్, ఎన్.చరణ్ కు కోచ్- నాని శ్రీకర్,మేనేజర్ ఎస్.బాషా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.



## కడప జిల్లా నుండి ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను

# వేరు చేస్తే ప్రజలు తీవ్రస్థాయిలో నష్టపోతారు



**పులివెందుల – సూర్య వాస్తవం:** సిద్దవటం ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లా రాయచోటి పరిధిలోకి కలపడంతో కడప జిల్లా తీవ్ర సాయిలో నష్టపోయే అవకాశం బలంగా ఉందని ఏపీ సి సి డెలి గేట్, వేలూరు. శ్రీనివాసుల రెడ్డి. కాంగ్రెస్ కడప జిల్లా మాజీ కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరంవారుమాట్లాడుతూ.సిద్దవటం ఒంటిమిట్ట మండలాలల్లోని ప్రజలకు ముఖ్య జీవనోపాధి వ్యవసాయం, చేనేత మరియు కూలిపని తప్ప మరొకటి లేదని ఇక్కడ పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ కంపెనీలు లేవని ప్రజలందరూ చేతుల కష్టాన్ని నమ్ముకుని పనులు చేసుకునే సామాన్యులు ప్రస్తుతం జిల్లా కేంద్రమైన కడపకు సిద్ధవటం మండలం కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉందని జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో ఈ మండలం ఉండడం వల్ల ఈ మండలానికి చెందిన విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, ప్రజలు నిత్యం జిల్లా కేంద్రం తో సత్సంబంధాలు కలిగి ఉండి వారి వారి జీవనాన్ని తీర్చిదిద్దుకుంటూ మనుగడ కొనసాగిస్తున్నారని

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిన్నటి రోజున తీసుకున్న జిల్లాల పునర్వ్యవస్థీకరణ నిర్ణయంలో భాగంగా సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలు రాజంపేట రెవిన్యూ డివిజన్లోనికి, తద్వారా అన్నమయ్య జిల్లాలోనికి చేర్చబడిందని ఈ నిర్ణయం రెండు మండలాల మరియు జిల్లా ప్రజల ను అసంతృప్తి అభద్రతకు గురిచేసిందని సామాన్య మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని అయ్తెమయంలో పడ్డారు ఎప్పటి నుంచో రెండు మండలాలు కడప జిల్లాలో భాగంగా ఉన్నాయని జిల్లా కేంద్రమైన కడప కూతవేటు దూరంలో ఉండటం వలన రెండు మండలాల ప్రజలు తమ అభివృద్ధి కార్యకలాపాలన్నింటికీ కేంద్రంగా కడపను చేసుకొని ఇన్నాళ్లు జీవనం కొనసాగిస్తూ వస్తున్నారని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన ప్రజానికం ఒక్కసారిగా కలవరపాటుకు గురైందని ఈ రెండు మండలాల ప్రజలకు కడప నగరం మండల వ్యాప్తంగా ఏ గ్రామం నుండి కొలుచుకున్నను కేవలం 20 నుండి 25 కిలోమీటర్ల దూరం మాత్రమే. కొన్ని గ్రామాలకు అయితే ఐదు కిలోమీటర్ల దూరం మాత్రమే ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ఒక్కసారిగా

సిద్ధవటం మండలాన్ని రాజంపేట రెవిన్యూ డివిజన్లో చేర్చడమే కాకుండా అన్నమయ్య జిల్లాలో భాగం చేయడం వల్ల రాబోవు రోజులలో సిద్ధవటం మండలానికి జిల్లా కేంద్రం 'రాయచోటి' పట్టణం అవుతుందని అప్పుడు సిద్ధవటం మండల ప్రజలు తమ మనుగడ నిమిత్తం జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే సిద్ధవటం మండలం నుండి 25 కిలోమీటర్లు ప్రయాణించి కడప నగరం చేరుకొని, అక్కడినుండి 50 కిలోమీటర్లు ప్రయాణించి అన్నమయ్య జిల్లా కేంద్రమైన 'రాయచోటి' చేరాల్సి వస్తుందని కేవలం అరగంట నుండి గంటలోపు ప్రయాణం చేసి జిల్లా కేంద్రానికి కడపకు చేరుకునే ప్రస్తుత పరిస్థితుల నుండి రాబోవు రోజులలో రెండు నుండి మూడు గంటల పాటు 75 కిలోమీటర్లు ప్రయాణం చేసి జిల్లా కేంద్రం (రాయచోటి) వెళ్లాల్సి వస్తుందని దీనితో ప్రజలు తమ విలువైన సమయాన్ని మాత్రమే కోల్పోవడం కాకుండా, ఆర్థిక పరంగా కూడాప్రజలు నష్టపోతారని సమీపంలో ఉన్న 'కడప నగరం' జిల్లా కేంద్రంగా ఉండడమే సామాన్య ప్రజలకు అత్యంత అనుకూలం. కావున రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకొని సిద్ధవటం ఒంటిమిట్ట, రెండు మండలాలు కడప జిల్లాలోనే ఉండేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- ప్రతి ఒక్క మహిళ విద్యార్థిని ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ముందుకు వెళ్లాలి : రూరల్ సీఐ ఎన్.వి రమణ**






**లింగాల – సూర్య వాస్తవం:** ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ సూచనల మేరకు పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలోని ఇంటర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి రమణ, లింగాల ఎస్సై అనిల్ కుమార్ సైబర్ నేరాలు ఇటీవలగా మహిళల పట్ల జరుగుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్న పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ ఇతరుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ లో పూర్తి అవగాహనతో కలిగి ఉండాలని, అపరిచితులతో చాటింగ్ చేయడం వారిని ఫాలో కావడం మంచిది కాదని సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు గాని ఇంట్లో తల్లిదండ్రులకు కానీ తెలియజేయాలని ఏదైనా సమస్య ఉన్నప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని పూర్తిగా విద్యార్థి దశలో మంచి అలవాట్లను ఏర్పరచుకొని ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులై తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. ఎవరైనా ఏదైనా ఇబ్బంది కలిగిస్తే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయాలన్నారు. ఇవాళ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇవాళ మహిళలే అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో మంచి ఉన్నత పదవులు రాణిస్తున్నారని గుర్తు చేశారు.క్రీడారంగంలో ప్రపంచం గర్వించదగ్గ క్రికెట్ రంగంలో రాణించి ప్రపంచ కప్ సాధించిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. మహిళా ప్రపంచకప్ మన రాష్ట్రానికి మన జిల్లాకు చెందిన శ్రీ చరణి తనదైన శైలిలో కీలక పాత్ర పోషించి ప్రతిభ కనబరిచి ప్రపంచ కప్ గెలుచుకోవడంలో వెన్నెముకగా నిలిచిన విషయం అందరికీ తెలిసిందే అని ప్రతి ఒక్క మహిళ విద్యార్థిని ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ముందుకు వెళ్లాలి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎన్వి రమణ, లింగాల ఎస్సై అనిల్ కుమార్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా నిర్మూలన లక్ష్యంతో ఇంటింటా సర్వే

**- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**




**తొండూరు – సూర్య వాస్తవం:** తొండూరు మండలం సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెన్నంపల్లె లో గురువారం రాత్రి ఇంటింటా ఫైలేరియా సర్వే నిర్వహించడమైనది. ఈ సర్వే ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి రక్త నమూనాలు సేకరించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఫైలేరియా అనేది క్యూలెక్స్ దోమ కాటు ద్వారా వ్యాధి సోకుతుంది ఫైలేరియా ఉన్న వ్యక్తిని దోమ కుడుతుంది. ఆ వ్యక్తి రక్తంలో ఉన్న మైక్రోఫైలేరియా దోమ శరీరంలోకి వెళ్తాయి. దోమలో అవి అభివృద్ధి చెందుతాయి తర్వాత ఆ దోమ ఇంకో ఆరోగ్యవంతమైన వ్యక్తినీ కుడితే, ఆ వ్యక్తి కి ఫైలేరియా వస్తుంది. ఎక్కువగా దోమలు పెరిగేప్రదేశాలు. కాలువలు,డ్రైనేజీ,నిల్వ నీరు,చెత్త గుట్టలు,మురుగు నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమలు పెరుగుతాయ అని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, దోమలు వృద్ధి చెందకుండా నీటి డ్రమ్ములపైన, తొట్లపైన మూతలు ఉంచాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని కాలువలు, చెత్త గుంతలను శుభ్రం చేస్తూ ఉండాలి, రాత్రి తప్పనిసరిగా దోమతెరాలు వాడాలి, ఫైలేరియా లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలి అని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి, ఆశా కార్యకర్త శేశికళ పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకి వైసీపీ నాయకుల ఘన నివాళి

**- జ్యోతిరావు చిత్రపటానికి పూలమాల వేసిన వైయస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల – సూర్య వాస్తవం:** మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో పూలే చిత్రపటానికి వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్లు వైసిపి నాయకులు కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజ అభ్యున్నతికి చేసిన అద్భుత సేవలను కొనియాడారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్య, హక్కుల సాధన, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్య ద్వారా అసమానతలను నిర్మూలించాలన్న పూలే మహోన్నత ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నూర్ భాషా సంఘ అధ్యక్షుడు ఓ రసూల్, కోడిగుడ్ల సంపత్, చంద్రమౌళి, వెంగళ రాయుడు, కనక శ్రీరాములు, కోళ్ల భాస్కర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లూరులో రైతన్నా మీకోసం



**వేముల – సూర్య వాస్తవం:** వేముల మండలం పెండ్లూరు గ్రామం లో వేముల మండల స్పెషల్ ఆఫీసర్ ఏ రామ శివ దీక్షిత్ ఎమ్ఎస్ఓ పెండ్లూరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ప్రభుత్వ పథకాల గురించి, ఫార్మర్స్ యాప్ లాభాల గురించి వివరించడం జరిగినది. మరియు ఈ కార్యక్రమం లో నిర్దేశించిన 5 సూత్రాలను సవివరంగా వివరించినారు. ఈ కార్యక్రమంలో సర్వే లో పాల్గొన్న సిబ్బందికి మార్గదర్శకాలు మరోసారి తెలిపినారు. ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాధాన్యత 100 శాతం ఉచితంగా పండ్ల తోటల పెంపకం, పట్టుపరిశ్రమ చేపట్టడం వలన వచ్చే లాభాలను, వ్యవసాయ పంటల గురించి వివరించడం జరిగినది. ఈకార్యక్రమంలో కె.చంద్రవర్ధన్ రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎంపీడీవో కుమార రంగయ్య , మండల అగ్రికల్చర్ ఆఫీసర్ జి.ఓబులేసు, పట్టుపరిసశ్రమ అధికారి ఎమ్.వెంకట్రామ రాజు, వెటర్నరీ డాక్టర్ చంద్ర మోహన్ రెడ్డి, తహసీల్దార్ రెడ్డిలక్ష్మి, ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ కె.సునీల్ కుమార్, డిఆర్ వి.మాధురి, ఏరువాక కేంద్రం కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

**- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**



**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల అర్బన్ నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యర్రంరెడ్డిపల్లె లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "ఫ్రైడే – డ్రైడే" కార్యక్రమం, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, డ్రైడే పాటించే విధానం గురించి తెలియజేస్తూ మన ఇంటి లోపల, బయట నిల్వ ఉన్న నీటిలో దోమ గ్రుడ్డు పెట్టును. దోమ గుడ్డు నుండి లార్వా, లార్వా నుండి దోమగా మారుటకు పది రోజులు సమయం పట్టును. లార్వా దోమగా మారక ముందే నీరు నిల్వ ఉంచిన తొట్లు, బానలు, డ్రమ్ములు మొదలగు వాటి నుండి నీటిని పారబోసి వాటిని టెంకాయ పీచుతో బాగా శుభ్రపరిచి బాగా ఆరబెట్టవలెను. బాగా ఆరబెట్టిన తరువాత నీటిని నింపుకొనవలెను. అలా చేయడం వలన లార్వా దశలోనే దోమల్ని నాశనం చేయవచ్చును. ఇది ఖర్చు లేని విధానమే సులభముగా చేసుకొనవచ్చును. ఎలాంటి రసాయనాలు వాడము కాబట్టి వాతావరణ కలుషితం ఉండదు. ఊర్లో అందరూ ఒకే రోజు డ్రైడే ని పాటించడం వలన దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చును అని రాత్రి పూట తప్పని సరిగా దోమతెరాలు వాడాలి అని సిద్దయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, ప్రశాంతి ఆశా నాగేశ్వరీ పాల్గొన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

- ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ బిటెక్ రవి



**పులివెందుల – సూర్య వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారులి శుక్రవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో నేడు "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిటెక్ రవి ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో రెండు నెలల పొడిగింపు

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురము – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో రెండు నెలలు పాటు డిసెంబర్ 1 నుండి 31 జనవరి 2026 వరకు లేదా నూతన అక్రిడిటేషన్ లు జారీ ప్రక్రియ పూర్తి వరకు ఏది ముందు జరిగితే అప్పటి వరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్ విశ్వనాథన్ ఐఏఎస్ శుక్రవారం నాడు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ప్రస్తుతం నవంబర్ 30, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే డిసెంబర్ 1 నుండి 31 జనవరి 2026 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారు వారి సంస్థలో పని చేయుచున్న జర్నలిస్టుల వివరాలు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, అనంతపురము వారి కార్యాలయంలో వీలైనంత తొందరగా అందచేయాలని అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి సన్మానం



**పులివెందుల – సూర్య వాస్తవం:** కళ్యాణదుర్గం పట్టణం లో డీఎస్సీ 2025 నూతనంగా నియమింపబడిన ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీఎస్సీ నియామకాలలో జాప్యాన్ని నివారించి నూతన ఉపాధ్యాయుల నియామకం లో తమ వంతు పాత్ర వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగన్ నిరుద్యోగ యువతను ఐదేళ్లపాటు దగా చేసాడని విమర్శించారు. డీఎస్సీని మెగా స్థాయిలో నిర్వహించి, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, టిడిపి అంటే డిఎస్సీ, అంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కోట్ల అవినీతికి పాల్పడినోన్ని వదిలేసి

# తనపై అవిశ్వాస తీర్మానమా..?

- వేధింపులు భరించలేక వారం క్రితమే రాజీనామా చేశా
- కురవంక సర్పంచ్ చలపతి వల్ల తనకు ప్రాణహాని ఉంది
- కురువంక ఉప సర్పంచ్ బైగారి భారతీ నాయుడు ఆవేదన

**మదనపల్లి – సూర్య వాస్తవం:** మదనపల్లి మండలంలోని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి చేసిన కోట్లల్లో అవినీతి అక్రమాలను ప్రశ్నించి నందుకే వార్డు మెంబర్లను పోగేసుకుని తనపై అవిశ్వాస తీర్మానం పెట్టారని కురువంక ఉప సర్పంచ్ బైగారి భారతీయ నాయుడు ఆరోపించారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కురవంక టిడిపి ఇన్చార్జి వినోద్, టిడిపి నాయకులు రాజానాయుడు, వినోద్, జనసేన నాయకులు చందుతో కలిసి ఆమె మాట్లాడుతూ.. తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో 4వవార్డు మెంబర్ గా గెలుపొందానన్నారు. తమ కుటుంబం ఎప్పటినుంచో టిడిపి లో ఉందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి లో ఉన్న సర్పంచ్ పసుపులేటి చలపతి తనపై వేధింపులకు పాల్పడడం జరుగుతోందన్నారు. దీనికి తోడు పంచాయతీలో నియమ నిబంధనలకు తిలోదకాలిస్తూ సుమారు రూ. 2 నుంచి రూ. 3 కోట్ల వరకు నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. మట్టి రోడ్లలో గుంతలు పూడ్చేందుకు రూ.4.5 లక్షలు డ్రా చేశారని, ముఖ్యంగా వర్క్ కమిటీకి సంబంధం లేని వారి ఖాతాలలో డబ్బులు ఎలా జమ చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఒకరి ఖాతాలో రూ. 4.80 లక్షలు, మరొకరి ఖాతాలో రూ.3 లక్షలు జమ చేశారన్నారు. వీటన్నిటిని తాను ప్రశ్నించడంతో తనను క్షోభకు గురిచేసి, పథకం ప్రకారం తనను ఇబ్బంది పెడుతున్నారన్నారు. పంచాయతీలోని వార్డు మెంబర్లను పోగేసుకుని, వారిని ప్రలోభాలకు గురిచేసి, తన వైపు తిప్పుకొని వారితో బలవంతంగా తనపై అవిశ్వాస తీర్మానం పెట్టించారని కన్నీటి పర్యంత మయ్యారు. తనకు ఎలాంటి బాధలేదని, వారి వేధింపులు, దౌర్జన్యాలు భరించలేక తాను వారం రోజుల క్రితమే రాజీనామా ఇవ్వడం జరిగిందన్నారు. సర్పంచ్ పసుపులేటి చలపతి, అతని అనుచరుల పట్ల తనకు ప్రాణ హాని ఉందని, వారి భయంతో తాను ఇంటికి, గేట్ కు తాళం వేసుకొని, లోపల ఉండాల్సిన దుస్థితి నెల కొందన్నారు. తమ కుటుంబ సభ్యులందరూ ఎప్పటి నుంచో టిడిపి పార్టీ కార్యకర్తలమని, కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా తాను ఒక మహిళ అని కూడా చూడకుండా వైసిపి నాయకుడైన పసుపులేటి చలపతి, అతని అనుచరులు తనను వేధింపులకు గురి చేస్తున్నారని, తనకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని, ఎమ్మెల్యే షాజహాన్ భాష తనకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచి అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. తనకు ఏదైనా జరగరానిది జరిగిన సర్పంచి పసుపులేటి సర్పంచ్ బాధ్యుడని పేర్కొన్నారు.




## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్కు

# పోటీపడే విద్యార్థులకు అద్భుత అవకాశం

- వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్లో జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలు నమూనా పరీక్ష

**పులివెందుల – సూర్య వాస్తవం:** విద్య, విలువలు, విశ్వసనీయతలే పునాదిగా ఆవిర్భవించిన వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయుల సమస్యలకు సకాలంలో స్పందిస్తూ,వాటి సత్వర పరిష్కారానికై చొరవ చూపుతూ, అనతి కాలంలోనే అందరి ఆదరాభిమానాలను చూరగొన్న విషయం అందరికీ తెలిసిందే. ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడడంలో రాజీలేని పోరాటం సాగిస్తున్న అసోసియేషన్... ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్స్, ఐటీ రిటర్న్స్ వంటి సందర్భాలలో ఉపాధ్యాయులకు సదా అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు, సాంకేతిక సహకారం అందిస్తున్న సంగతి తెలియంది కాదు. చదువులో చురుగ్గా ఉండి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థి నేస్తంగానూ వెలుగొందుతోంది వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జాతీయ ఉపకార వేతనాల పరీక్ష ఎన్ఎమ్ఎమ్ఎస్ రాసే 8 వ తరగతి విద్యార్థులకు నమూనా పరీక్ష నిర్వహించడం ద్వారా అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది. ఎన్ ఎం ఎం ఎస్ ఆశావహులకు




ఎంతగానో ఉపకరించే ఈ నియోజకవర్గస్థాయి పరీక్ష వివరాలు ఇవే.

**పరీక్ష తేదీ:** 30 వ తేది ఆదివారం **సమయం:** ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు వేదిక: ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్), అహెూబిలాపురం, పులివెందుల. ఒక్కో పాఠశాల నుంచి ఎంతమంది విద్యార్థులైనా పాల్గొనవచ్చు. అందరికీ మధ్యాహ్నం భోజనం ఉంటుంది. భోజనం పిదప ఫలితాలు ప్రకటించి, బహుమతులు అందజేయబడతాయి. ప్రథమ బహుమతి: రూ.5000. ద్వితీయ బహుమతి: రూ.3000. తృతీయ బహుమతి : రూ.2000. ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున 10 మందికి కన్సిలేషన్ బహుమతులు ఉంటాయి. పులివెందుల నియోజకవర్గంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది విద్యార్థులను ఈ పరీక్షకు సన్నద్ధం చేసి ఎక్కువ మంది విద్యార్థులను తీసుకురావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9885560568, 8639345661, 8978011171, 9014998879, 8074158249 వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్, పులివెందుల డివిజన్.

# శనగ, ఆముదం పంటలలో సస్యరక్షణ పద్ధతులు పాటించండి

- మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి





**పులివెందుల – సూర్య వాస్తవం:** మండలంలోని అచ్చవెల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి, టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి సెనగ, ఆముదం పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనగ లో ప్రధానంగా వేరుకుళ్ళు, మొదలు కుళ్ళు తెగులు ఆశించినట్లు గమనించడం. దీని నివారణకు ఒక్క లీటర్ నీటికి 1 ఎం ఎల్ టేబు కొనజల్ లేదా ఒక లీటర్ నీటికి ఒక గ్రాము పోసిటైల్ ఆల్ (అల్లిట్), మల్టీకే ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఆముదం పంట లో బూజు తెగులు నివారణకు తయోఫినైట్ మిథైల్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. తరువాత అచ్చవెల్లి రైతు సేవా కేంద్రంలో రైతులకు సబ్సిడీతో అందిస్తున్న పురుగు మందులను పంపిణీ చేశారు. అచ్చివెల్లి గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలు రైతులకు వివరించారు. వ్యవసాయ అసిస్టెంట్ సాయి ప్రసన్న, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పావని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in


### మెడికల్ షాపు యజమానులు డాక్టర్ చీటీ లేకుండా

# నార్కోటిక్ మందులను విక్రయిస్తే చర్యలు తప్పవు

## - మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి
## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని అన్నమయ్య జిల్లా రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మత్తుమందుల విక్రయాలను కట్టడి చేసే విషయంలో భాగంగా జిల్లాలోని మెడికల్ షాపు యజమానులు డాక్టర్ చీటీ లేకుండా నార్కోటిక్ మందులను, Tapentadol టాబ్లెట్స్ ను డాక్టర్ చీటీ లేకుండా విక్రయించవద్దని

అలాగే వైద్యాధికారులు నార్కోటిక్ మందులను షాపుల వారు విక్రయించకుండా తరచుగా తనిఖీలు నిర్వహించి, తనిఖీలు లోపాలను గుర్తించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు ఆదేశించారు. బస్, రైల్వే స్టేషన్లలలో పార్సల్ సర్వీసుల ద్వారా ఎలాంటి మాదకద్రవ్యాల రవాణా జరగకుండా తరచుగా పర్యవేక్షించాలని, అలాగే బస్సులలో, రైళ్లల్లో ప్రయాణించే వారిలో ఎవరైనా గంజాయి తీసుకున్నట్లు గుర్తిస్తే వెంటనే సమాచారాన్ని పోలీస్ అధికారులకు తెలియజేయాలని, ప్రతిరోజు తనిఖీ లు నిర్వహించే విధంగా చూడాలని ఆర్టీసీ రైల్వే అధికారులను ఆదేశించారు. కాలేజీ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులతో ఈగల్ క్లబ్స్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలను విద్యాశాఖ, పోలీస్ శాఖ వారు సమన్వయం చేసుకొని ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ..యాంటీ డ్రగ్స్ పై జిల్లాలో ఇప్పటివరకు 2560 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అందులో గ్రామాలలో 1940, పాఠశాలలు, కళాశాలలో 620 కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని మరియు డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని గ్రామాలలో 60 స్కూల్స్, కాలేజీలలో 155 అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. అక్టోబర్ 10 నుండి నవంబర్ 28 వరకు జిల్లా మొత్తంలో 7 గంజాయి కేసులు పెట్టడం జరిగిందని 63.515 కేజీలు సీజ్ చేయడం జరిగిందని, 52 మంది నిందితులను గుర్తించడం జరిగిందని, వారిలో 27 మంది అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. మాదక ద్రవ్య దుర్వినియోగ నివారణకు డాగ్స్ స్క్వాడ్ ద్వారా రోజు వారి తనిఖీలు చేపట్టడం జరుగుతున్నదని, పాఠశాల ప్రాంగణానికి 100 మీటర్ల దూరంలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ నిర్వహించడం జరుగుతున్నదని, అలాగే సిసి టీవీ,డ్రోన్ల ద్వారా పర్యవేక్షించడం అదుపులోకి తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. అవగాహన కార్యక్రమాలను మరిన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికను ఉపయోగించుకుని డ్రోన్ల ద్వారా మారుమూల ప్రాంతాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను గుర్తించి వాటిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ అన్నారు. గంజాయి కలిపిన చాక్లెట్లను ఆయుర్వేద జీర్ణ క్యాండిలు గా కొన్నిచోట్ల విక్రయిస్తున్నారని వీటిని నగర శివారు ప్రాంతాలలోని విక్రయించడం బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ నుండి వచ్చినవారు వినియోగిస్తున్నారని వీటిపై ప్రజలు, యువతి, యువకులు, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం డ్రగ్స్, గంజాయి నేరం, డ్రగ్స్ వద్దు స్కిల్స్ ముద్దు, డ్రగ్స్ వద్దు బ్రో, వివిధ రకాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా అటవీ శాఖ అధికారి, రాయచోటి, మదనపల్లి మున్సిపల్ కమిషనర్, డీఎంహెచ్ఓ, డీఈవో, వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, డి.ఎస్.పి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గువ్వల చెరువు ఘాటుకు

# టన్నెల్ వేసి రవాణా సౌకర్యం కల్పించాలి

## - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిసిసి మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్ డిమాండ్





**రాయచోటి - సూర్య వాస్తవం:** కడప - అన్నమయ్య జిల్లాకు వారధిగా ఉన్న గువ్వలచెరువు ఘాటు నాలుగో మలుపు రోడ్డు పై మృత్యు శకటాలు ఎక్కువగా దర్శనమిస్తుంటాయని, దీంతో ప్రజలు భయాందోళనకు గురవు తున్నారని కడప డిసిసి మాజీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఆయన గువ్వలచెరువు ఘాట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అమాయక ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే నాల్గవ మలుపు వద్ద ఆయన మాట్లాడుతు బరువైన వాహనాలు మలుపుల వద్ద ముందుకు సాగలేక పోతున్నాయన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్.హెచ్ 40 రోడ్డును కడప వైపు నుండి గువ్వల చెరువు వైపుకు టన్నేల్ ద్వారా విస్తరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధికాయన డిమాండ్ చేశారు. దీనివలన నాలుగు కిలోమీటర్ల వరకు ప్రయాణం తగ్గడమే కాకుండా వాహనదారులకు పెట్రోల్, డీజిల్ అదా అవుతుందన్నారు. ఎక్కువ ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ విషయం పై దృష్టి సారించి వెంటనే సొరంగ మార్గం ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరి ఈ విషయంపై తగు శ్రద్ధ వహించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# డ్రైనేజీ కాలువ పగిలి వెదజల్లుతున్న దుర్గంధం

## - చందాల ద్వారా కల్వర్టును నిర్మించిన భరత్ నగర్ వాసులు





**వేంపల్లె - సూర్య వాస్తవం:** గత కొన్ని నెలలుగా పట్టణంలోని ఓం శాంతి బిల్డింగ్ సమీపంలోని భరత్ నగర్ వీధిలో డ్రైనేజీ కాలువ పగిలిపోవడంతో మురికి నీరు రోడ్డు పైకి చేరి ఆ ప్రాంత మంతా దుర్గంధం వెదజల్లుతోందని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. మురికి నీరు రోడ్డు పైన ప్రవహిస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమల బెడద ఎక్కువై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు మాత్రం ఇటువైపు తొంగి చూడలేదని భరత్ నగర్ వాసులు వాపోతున్నారు. శుక్రవారం డాక్టర్ యోగీశ్వర బాబు ఆధ్వర్యంలో భరత్ నగర్ వీధి ప్రజలు చందాలు వేసుకుని నూతన కల్వర్టును ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి భరత్ నగర్ వీధిలోని నూతన కల్వర్టును తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. పట్టణంలోని డ్రైనేజీ కాలువలను శుభ్రపరిచి మురికి నీరు రోడ్ల పైన ప్రవహించకుండా అడ్డుకట్ట వేయాలని ఆ ప్రాంత ప్రజలు ఈవో నాగభూషణం రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో నజీర్, సురే పాల్గొన్నారు.

## మహిళల బధ్రతపై అవగాహన సదస్సు

### - శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చు : సిఐ టి.నరసింహులు



**వేంపల్లె - సూర్యవాస్తవం:** మహిళల బధ్రతపై వేంపల్లె సీఐ టి.నరసింహులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పోలిస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేంపల్లి పట్టణంలోనీ చైతన్య స్కూల్ లో మహిళల బధ్రత, పోక్సో చట్టం ప్రాముఖ్యత, బాలికలు ఎదుర్కొనే మానసిక, శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో విస్తృతమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్లైన్ బధ్రత విషయాలు, వచ్చే ప్రమాదాలను గుర్తించడం, అనుమానస్పద లింక్‌లు, అనుచితమైన సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలిస్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. అలాగే చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. బాలికలు తమ విద్యను పూర్తి చేసుకుని స్వతంత్రంగా ఎదగడం ఎంతో అవసరమన్నారు. పోలిస్ విభాగం తరుపున మహిళలకు ఎల్లవేళలా రక్షణ అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చని, ఇది మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందన్నారు. పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



## మహిళల భద్రతపై అవగాహన



**తొండూరు - సూర్య వాస్తవం:** కడప జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పులివెందుల గ్రామీణ సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బి. మురళి నాయక్, ఎస్డిపిఓ ఎన్. వెంకట రమణ పర్యవేక్షణలో సిబ్బందితో శుక్రవారం మల్లెల గ్రామ మహిళా పోలీసులు తొండూరు మండలంలోని మల్లెల గ్రామంలో మహిళా భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు వ్యక్తిగత భద్రతా చర్యలు,సైబర్ అవగాహన,మహిళల రక్షణ కోసం వివిధ చట్టాల కింద అందుబాటులో ఉన్న చట్టపరమైన నిబంధనల గురించి అవగాహన కల్పించారు. 112, 181, 1930 టోల్ ఫ్రీ నంబర్ల గురించి కూడా వారికి వివరించారు. వారు ఆత్మవిశ్వాసం, ఇతరుల పట్ల గౌరవం పెంపొందించుకోవడానికి, వేధింపులు లేదా హింసకు సంబంధించిన ఏవైనా సంఘటనలను వెంటనే నివేదించడానికి కూడా ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కటారుపల్లిలో అవగాహన సదస్సు



**గాండ్లపెంట - సూర్య వాస్తవం:** మండలంలోని కటారుపల్లి గ్రామంలో శుక్రవారం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాబురావు మాట్లాడుతూ ప్రజలకు మానవ హక్కులపై అవగాహన ప్రజలు వారి మానవ హక్కుల గురించి వాటి వినియోగం గురించి వివరించారు. గ్రామంలో ప్రజలకు ఏ సమస్య ఉన్న తక్షణమే పరిష్కరిస్తామని వారి దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాబురావు, ఎస్ఐ క్రాంతి, వీఆర్వో క్రిష్టప్ప, జమిందార్ గంగాధర, శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆరాధ్య దైవం పూలే



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం:** అణగారిన వర్గాల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే అని బీసి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామజిక న్యాయం కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం కులవ్యవస్థ అంటరానితనం నిర్మూలన కోసం ఎన్నో పోరాటాలు చేసి వారికి అండగా నిలిచి వారిని చైతన్య పరచి ముందుకు నడిపిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తించి ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వమే ఆయనను వేలమంది సమక్షంలో మహాత్మా అని బిరుదును ప్రధానము చేసి సన్మానించారు అన్నారు. అటువంటి మహనీయులు చేసిన త్యాగాలను నేటితరానికి వారి జీవిత విషయాలను తెలపవలసిన భాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రమణ, గురుస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కృష్ణ, రవి ఆచారి, మండల బిజెపి నాయకులు జయ చంద్ర నాయుడు, బసయ్య, వెంకటరమణ, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల టీడీపీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం



**వేముల – సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు పులివెందుల నియోజవర్గం వేముల మండలలో బూత్ వెరిఫికేషన్ గురించి పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివెందుల నియోజవర్గం ఇంచార్జి మా రెడ్డి రవీందర్ రెడ్డి, హెచ్ సిఎల్. ఛైర్మెన్ మారెడ్డి జోగిరెడ్డితో తెలుగుదేశం పార్టీ వేముల మండల అధ్యక్షులు బ్రహ్మయ్య, గోవింద, సుబ్బయ్య, రాష్ట్ర డైరెక్టర్ ఏపీ స్టేట్ దాసరి వెలఫరె అండ్ డెవలమన్ట్ సోసిటీ, తెలుగుదేశం నాయకులు పిబి వివి రమణ రెడ్డి, పసుపులేటి మనోజ్ కుమార్ ముఖ్య నాయకులు సమీక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీని బలోపేతం చేసేందుకు పులివెందుల నియోజకవర్గం లోని వేముల మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు సమావేశాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు.

## సి.ఎమ్ రమేష్ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ

**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**
**రత్నమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు**



**పులివెందుల – సూర్య వాస్తవం:** అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎమ్ రమేష్ నాయుడు మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ ఇటీవల పరమపదించారు. ప్రొద్దటూరు, పొట్లదుర్తి లోని నివాసంలో చింతకుంట రత్నమ్మ చిత్రపటానికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎమ్. రమేష్ నాయుడుతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తుగూట్ల రాఘవరెడ్డి, చప్పిడి మహేష్ నాయుడు, ఓ.శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల ఎత్తు, బరువు నమోదులో

# తేడాలు ఉంటే కఠిన చర్యలు


**- ఐసీడీఎస్ శాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ ఆనంద్**



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ (ఐసిడిఎస్)పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు 37, సహాయకులు 81, ఇతర డిపార్టుమెంటులో ఉన్న ఖాళీలు అన్ని భర్తీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవివై)అమలుపై సెక్టార్ మీటింగ్లను నిర్వహించి శిక్షణ ఇవ్వాలన్నారు. సప్లమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం (ఎస్.ఎన్.పి) కింద ఆలస్యం కాకుండా కోడి గుడ్లను సరఫరా చేయాలన్నారు. తాడిపత్రి, అనంతపురం అర్బన్, సింగనమల పరిధిలో నవంబర్ నెలకు సంబంధించి సరైన సమయంలో గుడ్లను సరఫరా చేయలేదని సిడిపిఓలు తెలపగా, సకాలంలో కోడిగుడ్లను సరఫరా చేస్తే బిల్లు సకాలంలో అప్లోడ్ చేయడం జరుగుతుందని, ఆలస్యం కాకుండా సరఫరా చేయాలన్నారు. ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్‌లో లబ్దిదారుల నమోదు ఒకేవిధంగా ఉండాలని, సీడీపీఓలు, సూపర్వైజర్లు నిత్యం పిల్లల బరువులను పర్యవేక్షించాలన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలను ఎన్ఆర్సిలో చేర్పించాలని, తల్లితండ్రులకు పిల్లల ఆరోగ్యం గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 0-5 ఏళ్లలోపు పిల్లలకు సంబంధించి తీవ్రంగా కుంగిపోయిన పిల్లలకు సంబంధించి ఈ ఏడాది ఆగస్టులో 4,650 మంది ఉండగా, సెప్టెంబర్‌లో 4,934 మంది, అక్టోబర్‌లో 2,531 మంది ఉన్నారని, ఆగస్టు నుంచి అక్టోబర్ లోపు ఎందుకు సంఖ్య తగ్గింది అనేది అడిగి తెలుసుకుని, ఇందులో ఏవైనా తప్పులు ఉంటే వారిపై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. సివియర్లీ స్టంటెడ్ పిల్లలపై సూపర్వైజర్ లు మానిటరింగ్ చేయాలని, అప్పుడే అంగన్వాడీ వర్కర్లు క్షేత్రస్థాయిలో సీరియస్ గా తీసుకుని పనిచేస్తారన్నారు. క్షేత్రస్థాయిలో సూపర్వైజర్లు తనిఖీలు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలకు వెళితే అక్కడ ఏవైనా తేడాలు ఉందా అనేది గమనించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలకు సంబంధించి ఎందువల్ల సమస్య ఉంది, ఎందువల్ల పురోగతి అవుతుంది అనేది చూడాలన్నారు. ఐసిడిఎస్ పిడి, సిడీపీఓల తనిఖీలలో ఎక్కడైనా వివరాల నమోదులో తేడా వచ్చినా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు, ఎన్ని చోట్ల తేడాలు వచ్చాయి, ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు అనేది ఆరా తీసి, తప్పులు జరిగితే ఎలాంటి దాక్షిణ్యం చూపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు సంబంధించి ఎప్పటికప్పుడు ట్రాకింగ్ ఉండాలని, నెలలో రెండు మూడు సార్లు మానిటర్ చేయాలని, ఎత్తు, బరువు బుక్ లో నమోదు చేయాలన్నారు. తాను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసినప్పుడు తప్పులు ఉంటే అంగన్వాడి వర్కర్, సూపర్వైజర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని, సిడిపిఓలపై చార్జ్ మెమో నమోదు చేస్తామన్నారు. పిడి కూడా తనిఖీలలో ఎక్కడైనా తప్పులు ఉంటే సంబంధిత సిబ్బందికి మెమోలు ఇవ్వాలన్నారు. ఒక్కో పిల్లలకు ఒక్కో సమస్య ఉంటుందని, వారికి ఒక్కోరకంగా ట్రీట్ చేయాలని, వచ్చే ఆరు నెలల్లోగా సివియర్ కేసులను నిత్యం మానిటర్ చేస్తూ మీడియం స్థాయికి తీసుకురావాలన్నారు. పిల్లల ఎత్తు, బరువు మెజర్మెంట్ పక్కాగా ఉండాలన్నారు. వచ్చే రెండు మూడు నెలల్లోగా పాజిటివ్ పురోగతి కనిపించాలన్నారు. ప్రీ స్కూల్ నందు పిల్లల నమోదు తక్కువ లేకుండా అందరు హాజరు అయ్యేలా చూడాలని, సీడీపీఓలు మరియు సూపర్వైజర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. టిహెచ్ఆర్ (%ు=%) డిస్ట్రిబ్యూషన్ లో లోటుపాట్లు లేకుండా సకాలంలో కిట్స్, మిల్క్, మరియు గుడ్లు అన్ని సరపరా చేయాలని కాంట్రాక్టర్స్ కి మరియు డిఎస్ఓని ఆదేశించారు. బాలసంజివని యాప్ మరియు పోషణ్ ట్రాకర్ అప్లికేషన్స్ లో పిల్లలకు గ్రోత్ ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ప్రాజెక్ట్ వారిగా సూపర్వైజర్స్ గత నెల రోజులుగా ఎంతమంది పిల్లలకు హెూం విజిట్స్ నిర్వహించారు అని అందరిని అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల జరిగే రివ్యూ మీటింగ్‌లో ఖచ్చితంగా గ్రోత్‌కి సంబంధించిన డేటా తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. సిడిపివోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడికి ఘన సన్మానం

**- బీటెక్ రవికి పులివెందుల రైతుల దుశ్శాల్వ అభినందన**





**సింహాద్రిపురం – సూర్య వాస్తవం:** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గుడురు సచివాలయంలో పనిచేసే ఉద్యోగి మోసం చేసి పారిపోయిన ఘటనలో తీవ్రంగా నష్టపోయిన రైతుల పక్షాన నిలిచిన పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవికి, వెంపల్లె టీడీపీ పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డికి నేడు ఘన సన్మానం జరిగింది. ఆ క్లిష్ట సమయంలో రైతులకు అండగా నిలబడి, తన సొంత నిధుల నుంచి ఏకంగా రూ.15 లక్షలు రైతులకు అందించి, ఆయన వారి కుటుంబాలకు ధైర్యాన్ని ఇచ్చారు. న్యాయం చేసినందుకు కృతజ్ఞతగా, మోసపోయిన రైతులందరూ అంకాలమ్మ గుడురు టీడీపీ నాయకులు సాంబశివరెడ్డి, బాబు రెడ్డిల ఆధ్వర్యంలో ఏకమై పులివెందుల టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవిని కలిసి, శాలువాలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రైతులకు ఆపదలో అండగా నిలిచి, భరోసా ఇచ్చిన బీటెక్ రవిని కలిసి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం లోనే రైతులకు మంచి జరుగుతుంది



**పామిడి – సూర్యవాస్తవం:** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలతో పామిడి మండలం ఎదురూరు గ్రామం నందు రైతన్నల సేవలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పామిడి మండల కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. టీడీపీ నాయకులు గ్రామం లో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడీ రైతన్నలకు ఇప్పటి వరకు రెండు విడతల్లో 14 వేల రూపాయలు రైతన్నల ఖాతాలలో జమ చేసారని కరపత్రాలు పంచి ప్రజలకు వివరించారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతన్నలకు అండగా నిలిచేందుకు సంవత్సరాలనికి 20 వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు రెండు విడతల్లో 14 వేల రూపాయలు జమ చేసి ఆయన చిత్త శుద్ధిని నిరూపించుకున్నారని రైతులకు అండగా నిలిచే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమం పామిడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎదురూరు గ్రామ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే

# వర్ధంతిని పురస్కరించుకున్న వైసీపీ




**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి ఆర్ఎస్ పత్తికొండ రోడ్డు సర్కిల్లో ఉన్న మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతిని పురస్కరిం చుకొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన గుత్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంఘ సం స్కర్తగా సమాజంలో అంటరాని తనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24 న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశో ధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతని భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థా పించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించి న మొదటి సంస్కర్త కూడా ఆయ నే.వారి సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుత్తి పట్టణ కన్వీనర్ కప్పలబండ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, పట్టణ మాజీ కన్వీనర్ హుస్సేన్ పీరా, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి సివి.రంగారెడ్డి, జిల్లా నాయకులు కేయం. రంగనాయకులు, జి.ఎం.భాష, రంగస్వామి, రమేష్ రెడ్డి, భీమలింగా గుత్తి మున్సిపల్ కౌన్సిలర్లు వి.వరదరాజులు, ఖాజా ఖాన్, కెవి.రమణ, అరవింద్ బాబు, గుత్తి వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మలికార్జున, బళ్లారి హరినాథ్ రెడ్డి, అబ్దుల్ రౌఫ్, కటిక అన్వర్, బాసినేపల్లి శివ, యువ నాయకుడు, షఫీ ఎల్ఐసీ హరినాథ్‌రెడ్డి, అరుణకుమార్, 25 వార్డు హరిబాబు, చంద్రప్రియ, రాజేష్, వైస్సార్, రాజు, దేవావరం బసినేపల్లి భాస్కరెడ్డి, వెనపూస, సుధీర్ రెడ్డి, జి.భాస్కర్ బాబు, వడ్డే అశోక్, లాలూ, రాము, మహమ్మద్, నిజాం పాల్గొన్నారు.

# శక్తి యాప్‌పై మహిళలకు అవగాహన

**- పులివెందుల అర్బన్ సిఐ సీతారామరెడ్డి**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణ పరిధిలోని న్యాక్ బిల్డింగ్ సమీపంలో గల రవణప్ప స్కూల్ నందు ఉన్న టెన్త్ క్లాస్ పిల్లలకు శక్తి యాప్ గురించి అవేర్నెస్ ఇచ్చి టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 112 గురించి చైల్డ్ మ్యారేజ్ చేసుకోవడం వలన జరుగు నష్టం గురించి పులివెందుల అర్బన్ సీతారామరెడ్డి వివరించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత, రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తియాప్ ఉపయోగం, సేవలు, రిజిస్ట్రేషన్ గురించి మహిళలు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ, యాప్‌పై ప్రయోజనాలు సేవలు తెలుసుకో వాలన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా 100, 112, ఎస్ఓఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తియాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం



**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యొక్క ఎన్ఎస్ ఎస్ పిఓ.అక్కులన్న వాలంటీర్ల ఆధ్వర్యంలో 5 వ రోజు ప్రత్యేక శిబిరం శుక్రవారం మండలంలోని నీలూరు తంబల్లపల్లి గ్రామాలలో మద్యపానం, ధూమపానం అంశంపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధూమపానం మద్యపానం అనేవి విషపూరితమైన పదార్థాలని, అవి మనిషి యొక్క జీవిత ఆయుస్సును హరిస్తాయని,వాటి వల్ల ఆస్తులు ఆరోగ్యం కుటుంబం నాశనమై సభ్య సమాజంలో గౌరవ ప్రతిష్టలు అంతరించుట లాంటివి జరుగుతాయని, శరీరంలోని భాగాలు తూట్లు పడతాయని, క్యాన్సర్ గుండెపోటు రక్తహీనత క్షయ టీబీ లాంటి పెద్ద పెద్ద వ్యాధులు సంభవిస్తాయని, కుటుంబంలోని పిల్లల జీవితాలు, భవిష్యత్తు అగమ్య గోచరమైతుందని పేర్కొన్నారు. తదుపరి గ్రామంలో అలాంటి కోవకు చెందిన వారి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్, పిడి. రామకృష్ణ, చరిత్ర అధ్యాపకులు నారాయణరెడ్డి, గోపి, ఆ గ్రామంలో యొక్క ప్రజలు విజ్ఞానవంతులు విశ్లేషకులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు నీలి నాలుక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- పశుసంవర్ధక శాఖ ఏడి అమర్నాథ్ రెడ్డి**



**తొండూరు - సూర్య వాస్తవం:** గొర్రెలకు వ్యాపించే గాలికుంటు వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధక శాఖ ఏడి అమర్నాథ్ రెడ్డి గొర్రెల కాపరులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఇనగలూరు గ్రామంలో గొర్రెలకు నీలి నాలుక వ్యాధి సోకకుండా పశుసంవర్ధక శాఖ సిబ్బంది పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి గొర్రెలకు వ్యాధి నివారణకు టీకాలను స్వయంగా వేశారు. ఈ సందర్భంగా ఆయన గొర్రెల కాపర్ల మంద వద్దకు వచ్చి గొర్రెలకు సోకే జబ్బుల గురించి అడిగి తెలుసుకున్నారు. గొర్రెలకు నీలి నాలిక వ్యాధి వచ్చే ఆస్కారం ఉండడంతో సాయంత్రం వేళ వేప ఆకులతో పొగ వేసుకోవాలని సూచించారు. గొర్రెలకు జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయకురాలు మౌనిక, కృష్ణ, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్య సత్వరమే పరిష్కారం

**- వైయస్ మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం బీసీ కాలనీ కి వెళ్ళే దారిలో డ్రైనేజ్ పొంగిపొర్లుతున్న కారణంగా మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, ఈ సమస్యను మున్సిపల్ ఇంచార్జి వై ఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్‌కి, కమిషనర్ రాముడు దృష్టికి తీసుకెళ్లగా మనోహర్ రెడ్డి, వరప్రసాద్ ఆదేశానుసారం కమిషనర్ రాముడు, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి డ్రైనేజీ పొంగుతున్న ప్రదేశానికి మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో వెళ్లి శుభ్రం చేపించడం జరిగింది. ఈ సందర్భంగా కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి మాట్లాడుతూ తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డికి, చైర్మన్ వరప్రసాద్ కి, కమిషనర్ రాముడుకి ధన్యవాదాలు అని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి

**- అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుంది**



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన వైకాపా నాయకుడు శ్రీరంజన్ రెడ్డి ఇటీవల కాలంలో కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరంజన్ రెడ్డిని శుక్రవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, శీను యాదవ్, చెర్లోపల్లి శ్రీనివాస రెడ్డి, గంగరాజు లు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి కనుక్కొని అధైర్య పడవద్దు వైకాపా పార్టీ అండగా ఉంటుందని ఆయనకు భరోసా ఇచ్చారు. బాగా విశ్రాంతి తీసుకొని తొందరగా కోలుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాకీలో జాతీయస్థాయి పోటీలకు శ్రీ విద్యాధరి విద్యార్థిని ఎంపిక



**పులివెందుల - సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా చంద్రగిరి లో నవంబర్ నెల 22 నుండి 25వ తేదీ వరకు జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ అండర్ 14 అమ్మాయిల హాకీ టోర్నమెంట్ లో వై ఎస్ ఆర్ .కడప జిల్లా హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన శ్రీ విద్యాధరి హైస్కూల్ లో 7వ తరగతి చదువుతున్న ఎన్. చరిత విజేతగా నిలవడమేగాక అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ అండర్ 14 హాకీ జట్టుకు ఎపికైంది. డిసెంబర్ నెల 22 నుండి 27 వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్‌లో జరిగే జాతీయ స్థాయి అండర్ 14 హాకీ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనుంది. ఎన్.చరిత రాష్ట్ర జట్టుకు ఎంపికై జాతీయస్థాయిలో ఆడటానికి వెళ్ళటం పట్ల శ్రీ విద్యాధరి స్కూల్ సీ.ఈ.ఓ. భానుప్రకాష్, కరెస్పాండెంట్ నాగరాజు లు తమ హర్షం వ్యక్తంచేశారు. ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఆ అమ్మాయికి తమ శుభాభినందనలు తెలియజేసారు.

## దళిత ఆడబిడ్డ పెళ్లికి యనమల మదన్ మోహన్ ఆర్థిక సాయం




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రానికి చెందిన నర్సింగాల పిచ్చయ్య, అంజనమ్మ దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి టిడిపి లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఆర్థిక సాయం అందజేశారు. రాయచోటి లోని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పెళ్లి కుమార్తె మౌనిక తల్లి అంజనమ్మకు లక్కిరెడ్డిపల్లి టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బసిరెడ్డి, సిద్ధారెడ్డి, వేణు గోపాల్‌లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- నాయుడుపేటలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్




**నాయుడుపేట – సూర్య వాస్తవం:** నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని తక్షణ పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమాలను చేపట్టిందని ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ తెలిపారు. శుక్రవారం నాయుడుపేట తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల అభ్యర్థనలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు చేరేలా క్షేత్ర స్థాయిలో ప్రజా వేదికలు, ప్రజా దర్బార్‌లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌కు నాయుడుపేట పరిసర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను తెలియజేశారు. మొత్తం 90 వినతి పత్రాలు ఎమ్మెల్యేకు అందాయి. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 55, పంచాయతీ రాజ్ శాఖకు 15, ఇతర శాఖలకు 20 అర్జీలు ఉన్నాయి. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నాయుడుపేట, సూళ్లూరుపేట, తడ, పెళ్లకూరు మండలాల్లో త్రాగునీరు, రహదారులు, రేషన్, పెన్షన్లు, సాగునీటి సమస్యలను దశలవారీగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం. రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, టిడిపి నాయకులు కట్టా వెంకట రమణారెడ్డి, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వండి
- ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి
- గురుకుల పాఠశాలను తనిఖీచేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఫైరోజ్ బేగం



**గోరంట్ల – సూర్య వాస్తవం:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫైరోజ్ బేగం తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఇటీవల గురైన విద్యార్థులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణంలోని వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా శుభ్రంగా ఉంచుకోవాలని ఎలుకలు బొద్దింకలు తిరగకుండా నాణ్యమైన భోజనాన్ని వండి పెట్టాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్య సలహాలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శృతి, ఎంపీహెచ్ఈఓ వెంకటేశ్వరరావు తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర నాటక కళామండలి సంగీత పాటల పోటీ

**రాయచోటి – సూర్య వాస్తవం:** ఘంటసాల జన్మదిన సందర్భముగా శ్రీ లక్ష్మి వేంకటేశ్వర నాటక కళా మండలి వారు సంగీత పాటల పోటీలు డిసెంబర్ 4 వ తేదీన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని శ్రీ సాయిబాబా గుడిలో ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తారని సంస్థ నిర్వాహకులు ఎస్వి భాస్కర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పాటల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.3000, ద్వితీయ బహుమతి రూ.2000, తృతీయ బహుమతి రూ.1000 బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. పోటీలలో పాల్గొనే వారు రూ.100 ఎంట్రీ ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పోటీలలో పాల్గొన్నవారికి భోజన వసతి కల్పిస్తున్నామని ఈ పోటీలలో స్త్రీ, పురుషులు, ఎవరైనా పాల్గొనవచ్చును. ఘంటసాల పాటలతో పాటు నచ్చిన పాటలు ఏవైనా పాడవచ్చు అని అన్నారు. పూర్తి వివరాల కోసం 9441684125 పై సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. మా చిరునామా ఎస్వీ భాస్కర్ రెడ్డి, షిర్డీసాయి గుడి, సజీవ నగర్ కాలనీ, రాయచోటి, అన్నమయ్య జిల్లా

# నాయుడుపేటలో ఆర్యవైశ్యుల భారీ ర్యాలీ

- ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీకి ఘన సత్కారం
- పెనుగొండ పేరు మార్పుపై ప్రభుత్వానికి ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు





**నాయుడుపేట – సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం లోని ఆర్యవైశ్యుల కులదైవంగా భావించే పెనుగొండకు ‘శ్రీ వాసవి పెనుగొండ’ గా నూతన నామకరణం చేసినందుకు రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ నాయుడుపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ హాజరయ్యారు.

తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు నాయుడుపేట ఆర్యవైశ్య సత్రం వద్ద చేరుకున్న ఆర్యవైశ్యులు అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్ కూడలిలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే డా. విజయశ్రీని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, కూటమి నేతలు ప్రసంగించారు.

**ఆర్యవైశ్యుల అభ్యర్థనలకు ఎల్లప్పుడు అండగా ఉంటాం – ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ:** సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఎన్నికల నాటినుంచే ఆర్యవైశ్యులు నాకు అండగా ఉన్నారు. నా విజయంలో వారి సహకారం ఎంతో ఉంది. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యుల పట్ల సంపూర్ణ సానుకూల దృక్పథంతో పనిచేస్తోంది. సమాజానికి ఎప్పుడైనా అవసరం ఉన్నా నేను మీతోనే ఉంటాను” అని భరోసా ఇచ్చారు.

**కూటమి ప్రభుత్వ నిర్ణయాలు చారిత్రాత్మకం – ఆర్యవైశ్య సంఘం:** తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గూడూరు కిషోర్ కుమార్ మాట్లాడుతూ అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేసేందుకు గతంలో టిడిపి ప్రవేశపెట్టిన, చట్టం గొప్ప నిర్ణయం. ఆర్యవైశ్యుల ఆరాధ్యదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి, శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి అధికారిక కార్యక్రమాలుగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. పెనుగొండను శ్రీ వాసవి పెనుగొండగా పేరు మార్చడం ఆర్యవైశ్యులకు ఇచ్చిన అతిపెద్ద గౌరవం అని పేర్కొన్నారు. ఈ నిర్ణయాల్లో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్, మంత్రి టి.జి. భరత్, ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షుడు టి.జి. వెంకటేష్, కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ తదితరులకు ఆర్యవైశ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ, రాష్ట్ర యువజన సంఘ ఉపాధ్యక్షులు గూడూరు కిరణ్ కుమార్, తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి నాగరాజు, నాయుడుపేట వ్యాపార సంఘ నాయకులు, పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తు కోసమే కోటి సంతకాల సేకరణ

- శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్





**గోరంట్ల – సూర్య వాస్తవం:** కోటి సంతకాలు పేదల బతుకు తలరాతలు, భావితరాలకు వైద్య విద్య భారమై దూరం కాకూడదనే సదుద్దేశ్యంతో కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ తెలిపారు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీలో పోప్పనపల్లి తాండ,కాటేపల్లి, రాగి మేకలపల్లి, సామలపల్లి, గ్రామాల ప్రజలతో కలిసి, మండల వైసీపీ నాయకుల అధ్యర్వంలో ఉషశ్రీచరణ్ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించడంతో పాటు, పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు వైఎస్ జగన్ పాలనలో రూ.8 వేల కోట్లతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి రూ.3 వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. వైసీపీ హయాంలోనే ఏడు మెడికల్ కళాశాలల పూర్తి చేసి ఐదింట్లో తరగతులు ప్రారంభించారని, మిగిలిన కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 10 మెడికల్ కళాశాలలను తన వాళ్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీలో కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని చెప్పారు. పీపీపీ అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ కాదని, ప్రజాధనాన్ని పీల్చిపిప్పి చేసి పిండుకోవడమే అనేది చంద్రబాబు విధానమని తెలిపారు,మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున నష్టపోతారన్నారు. ప్రభుత్వ మెడలు వంచేందుకు వామపక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నామని తెలిపారు, గోరంట్ల మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి ఫక్రోద్దిన్ సాబ్, గంపల వెంకట రమణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆర్ వెంకట రెడ్డి, రఘు రామిరెడ్డి, జయ చంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, ఖాన్ బ్రదర్స్, వానవోలు నారాయణ, డ్రైవర్ నాగరాజు, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బూదిలిలో రైతన్న మీ కోసం కార్యక్రమం

**గోరంట్ల – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం లోని బూదిలి గ్రామంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాపకంగా చేపట్టిన అన్నధాత సుఖీభవ లబ్ధిదారులతో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, కూటమి ప్రభుత్వంలోనే రైతులకు సబ్సిడీ




పనిముట్లపై రైతులకు అన్ని రకాల ఎరువులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళ డైరెక్టర్ పులేరు సోమశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విధ్యా ధరణి, సర్పంచ్ సరోజ నాగేనాయక్ ,బూదిలి టీడీపీ నాయకులు ప్రభు శంకర్, రామచంద్ర, బ్రహ్మయ్య,రామ్ భూపాలరెడ్డి, రవి, ఈడిగ కుమార్ గౌడ్, విక్రమ్, అచ్యుత్, రోహిత్, అనుమోలు హరి, వృషభ దేవుడు, ప్రకాష్. చాంద్ భాష, బొబ్బిలి రామ్మోహన్, గంగంపల్లి సుభహన్, షబ్బీర్, జీనా, బయప్ప, బల్లు, భరకత్, ఈశ్వర్, అంజి, క్లస్టర్ ఇంచార్జ్ యూనిట్ ఇంచార్జ్ బూత్ ఇంచార్జ్ లు గోరంట్ల మండలనాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854